కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సిపి

కలెక్టర్ హైమావతికి పూలమొక్కను అందజేస్తున్న నూతన సీపీ విజయ్‌కుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.హైమావతిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో శాంతి భద్రతలు,స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సీపీకి కలెక్టర్ హైమావతి సూచించారు.

సిపిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సిద్దిపేట నూతన సీపీగా సోమవారం ఎస్.ఎం.విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి టీం వర్క్ చేయాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మరిన్ని మెరుగైన పోలీసు సేవలు అందించాలన్నారు. అంతకు ముందు జిల్లా నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎం. విజయ్‌కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.హెచ్. కుశాల్కర్, ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోస్, ఎసిపిలు రవీందర్‌రెడ్డి, నరసింహులు, సదానందం, టాస్క్‌ఫోర్స్ ఎసిపి రవీందర్, ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది నూతన సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. కాగా బదిలీపై వెళ్తున్న సీపీ డాక్టర్ బి.అనురాధకు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, సిబ్బంది గజమాలతో,మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు.

మాట్లాడుతున్న సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

స్థానిక ఎన్నికల నిర్వహణలో
రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం
సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా అద నపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులకు చివరి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కావ డానికి ఇంకా రెండురోజుల సమయం ఉందన్నారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయ్యేవరకు అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలు చాలా ముఖ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ ఇవ్వడం జరిగిం దని చివరి విడత శిక్షణలో ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకొని రిటర్నింగ్ అధికారులు కర దీపికను క్షుణంగాచదివి అవగాహన చేసుకొని నామినేషన్ల ప్రక్రియను మొదలు కౌంటింగ్ వరకు ఏ చిన్న తప్పు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పనిచేయాల చెప్పారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థితో కలిసి ముగ్గురు మాత్రమే రావడానికి అవకాశం ఉందని, ఒక వాహనం మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఎంపిడిఓలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్ని కల నిబంధనలను తెలియజేయాలన్నారు. ఎన్నిక లను సాఫ్ట్‌గానిర్వహించేందుకు నియమించిన నిఘా బృందాలతో సమన్వయం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమేష్, డిపివో దేవకీదేవి, డిఆర్వో నాగ రాజమ్మ, ట్రైనీ డివ్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు.

సింగూరుకు కొనసాగుతున్న వరద
-ఇన్‌ఫ్లో 25931-ఔట్ ఫ్లో 29171 క్యూసెక్కులు
-3 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల

సింగూరు ప్రాజెక్టు

పుల్‌కల్, అక్టోబరు 6, ప్రభాతవార్త: సింగూరు ప్రాజెక్టుకు ఎగువన కర్ణాటక, మహారాష్ట్రతో పాటు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం ఉరకలేస్తోంది. నాలుగైదు రోజుల క్రితం ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో అధికారులు ఎత్తిన 11 గేట్లలో 9 గేట్లను మూసేసి రెండు గేట్ల ద్వార నీటిని దిగువకు సరఫరా చేశారు. ఈ నెల 4న వరద ప్రవాహం మరింతగా తగ్గడంతో ఒక క్రస్ట్ గేట్‌ను మూసేసి ఒక గేటు గుండా వరదను దిగువకు పంపారు. అయితే శనివారం నుంచి మరో మారు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుంటంతో ప్రాజెక్టులోకి వరత నీరు చేరుకుంటుండటంతో అప్రమత్తమైన నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మరో రెండు క్రస్ట్ గేట్లు ఎత్తి వరదను దిగువకు పంపుతున్నారు. మూడు క్రస్ట్ గేట్ల ద్వార 26218 క్యూసెక్కుల నీటిని, జల విద్యుత్ ఉత్పత్తి గేట్ గుండా 2413 క్యూసెక్కులు, హెచ్ఎం డబ్ల్యుఎస్‌కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసె క్కులు ఆవిరి అవుతుండగా మొత్తం ఔట్‌ఫ్లో 29171 క్యూసెక్కులుగా నమోదైంది. సోమవారం రాత్రి వరకు ప్రాజెక్టులో 521.040 మీటర్లకు 18.342 టీఎంసిల నీఇ నిల్వలు ఉన్నట్లు ప్రాజెక్టు రికార్డులు దృవీకరిస్తున్నాయి.

సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకుందాం
-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి

గజ్వేల్ టౌన్, అక్టోబరు 6 (ప్రభాతవార్త): ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకుందామని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి తెలిపారు. సమాచార హక్కు చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 5 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం ఏటిగడ్డకిష్టాపూర్‌లో ప్రచార యాత్రను ఏగొండస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ప్రకారం ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కు కిలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారితనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. సమాచారహక్కు చట్టాన్ని నీరుగార్చేందుకు మరొక చట్టాన్ని తీసుకొచ్చి ప్రజల దగ్గరకు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, మల్లయ్య, రాజునాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దాసరి ఏగొండస్వామి

ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 6, ప్రభాతవార్త: ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డిజిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, జడ్పీ టీసీఆర్‌ఓలు, ఎంపిటిసి ఆర్‌ఓలు, క్లస్టర్ అధికారులు, డిఎల్‌పిఓలు ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు,ఎంపీఓలకు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ, ఎన్నికల విధులపట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై అవగాహన ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను పాటిస్తూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వర్తించాలని హితవుపలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుంచి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయపాలనను పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలోఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల సిబ్బంది సేకరించాలన్నారు. నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్‌ఓ, ఏఆర్‌ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్‌ఓలు, సహాయ ఆర్‌ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్‌ాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బందిని నియమించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలుజరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, డిపిఓ సాయిబాబా, ఆర్‌ఓలు,ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నల్లవాగు డ్యాంకు పోటెత్తిన వరద నీరు

నల్లవాగు ప్రాజెక్టు దృశ్యం

సిర్గాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త: నల్లవాగు డ్యాంకు వరద పోటెత్తింది. సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలతో ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి 28002 క్యూసెక్కుల వరద నీరు చేరుతున్నట్లు ఏఈ వర్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు నుంచి రెండు అడుగుల ఎత్తులో 27892 క్యూసెక్కుల నీటిని దిగువకు ప్రవహిస్తున్నాయని చెప్పారు. ప్రాజెక్టు లెవల్ 1493 ఫీట్లు కాగా 1496 ఫీట్ల నీటి మట్టం చేరిందని తెలిపారు.

పొంగుతున్న ఊరవాగు...

మండల పరిధిలోని వాసర్ ఊరవాగు సోమవారం ఉదయం పొంగిపొర్లుతోంది. భారీ వర్షాలు కురుస్తుండటంతో ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు ఊరవాగు చెరువులోకి చేరడంతో అలుగు పారడంతో దిగువకు ఊరవాగు పెద్దఎత్తున ప్రవహిస్తోంది. వాసర వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో వాసర్, కంగ్టి గ్రామాల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. సిర్గాపూర్ పోలీసులు చేరుకుని వాగు వద్ద రోడ్డును మూసేశారు. ప్రజలు ఇంటి బయటకు రావద్దని పోలీసులు సూచిస్తున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు-రాకపోకలు బంద్...

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలోని వంగ్దల్ గైరాన్ తండా వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సోమవారం అటుగా రాకపోకలను నిలిపేశారు. భారీ వర్షాలతో రైతులు సాగు చేసుకుంటున్న పంటలు నీటి కుంటలుగా మారిపోయాయి. నీట మునిగిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

మాట్లాడుతున్న సుంచు నరేందర్

రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి
-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

గజ్వేల్ టౌన్, అక్టోబరు 6 (ప్రభాతవార్త): ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉపాధ్యాయునికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బంగ్లావెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తిగుళ్ల ప్రభాకర్ ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలం పని చేసినప్పటికీ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ సహజమని అన్నారు. గతంలో ఉద్యోగ విరమణ చేసినప్పుడు ప్రతి ఉపాధ్యాయునికి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించేవారని, ప్రస్తుత ప్రభుత్వాలు ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించడం ప్రభుత్వాల నైతిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రం, రాజయ్య, రాజులు, యూసుఫ్, జోన్ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఎల్లయ్య, నరసింహులుగౌడ్, దమ్మని మల్లయ్య, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్, విద్యాధర్‌రెడ్డి, రాజనర్సింహ, సత్తయ్య, పర్వతం నర్సయ్య, కరుణాకర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేత బంజార బుల్స్

చిన్నశంకరంపేట, అక్టోబరు 6,ప్రభాతవార్త: మండల పరిధి సంగాయపల్లిలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్‌లీగ్‌లో బంజార బుల్స్ జట్టు విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో 4 జట్లు పాల్గొనగా ఫైనల్స్‌లో ఎన్ఎస్ బ్రదర్స్, బంజారా బుల్స్ రాగా ఇందులో బంజారా బుల్స్ జట్టు విజయం సాధించింది. కాంగ్రెస్ నాయకుడు మోహన్‌నాయక్ విజేతలకు ట్రోఫీ అందిచారు. కార్యక్రమంలో నరేష్,మోహన్, సంతోష్,గణేష్,రవిచంద్,విఠల్ భాస్కర్,దేవ్ల పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలపై అధికారులకు అవగాహన ఉండాలి
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 6, ప్రభాతవార్త : ఎన్నికలు ప్రారంభం నుండి ముగిసేవరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ నామినేషన్ నుంచి లెక్కింపువరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు,పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు, అన్ని అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిర్వహించవచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్‌గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, డిపిఓ యాదయ్య,డిఈఓ రాధకిషన్, ఆర్‌డిఓలు రమాదేవి, మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నరేందర్‌గౌడ్

పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య
మృతుడిపై పలు కేసులు..మెదక్ జిల్లాలో ఘటన

చిన్నశంకరంపేట, అక్టోబరు 6,ప్రభాతవార్త: పాత కక్షల నేపథ్యంలో ఒక వ్యక్తి హత్యకు గురైన సంఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం శాలిపేటలో సోమవారం చోటు చేసుకుంది. తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఉప్పరి యాదగిరి(46) కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య శివమ్మ ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందగా, కొడుకు రాజు రెండు సంవత్సరాల క్రితం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కూతురుకు వివాహం కాగా అతను ఒంటరిగా ఉంటున్నాడు. కొంత కాలంగా తన కులస్థులతో తగాదాలున్నాయని యాదగిరి తమ్ముడు సుదర్శన్ తెలిపారు. రాత్రి బోజనంచేసి పడుకున్న యాదగిరి ఉదయం కనిపించలేదు. గ్రామంలో యాదగిరిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో మోది చంపినట్లు గుర్తించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని తూప్రాన్ డీఎస్పీ నరేంద్‌గౌడ్, రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్, చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ పరిశీలించారు. క్లూస్‌టీం సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కొంత కాలంగా ఉప్పరి రాములు, ఉప్పరి శ్యాం, ఉప్పరి ఎల్లంలతో యాదగిరికి తగాదాలున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వారే హత్య చేసి ఉంటారని మృతుడు తమ్ముడు సుదర్శన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా మృతుడు ఉప్పరి యాదగిరిపై గతంలో పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని, 2003లో ఒక హత్య కేసు, 2022లో హత్యాయత్నం, పలు దొంగతనాల్లో నిందితుడని డీఎస్పీ తెలిపారు. విచారణ అనంతరం నిందితులను పట్టుకొని పూర్తి వివరాలను వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు. ఈ సంఘటనతో శాలిపేట గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.

దాడిలో యువకుడి మృతి

పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త : గొడవలో ఒకరిపై దాడి చేయగా యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి నాగ్సాన్‌పల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్ (35) టైర్ పంక్చర్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడి సోదరి సుల్తానా ఏడుపాయల వద్ద చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు. సుల్తానా దుకాణం పక్కన నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి విఠల్ సైతం చికెన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. కాగా కొన్ని రోజులుగా విఠల్‌కు వీరితో దుకాణం గిరాకీ విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సమయంలో సుల్తానా, మహబూబ్ భార్య రేష్మా దుకాణంలో ఉండగా విఠల్, రాజమణి, యాదగిరి, మహేష్‌లు దుకాణం వద్దకు వచ్చి సుల్తానతో గొడవ పడుతున్నారు. దీంతో రేష్మా మహబూబ్‌కి ఫోన్ చేసి విషయం తెలిపింది. విషయం తెలుసుకున్న మహబూబ్ అక్కడికి చేరుకోగానే విఠల్ భార్య రాజమణి, కొడుకులు యాదగిరి, మహేష్‌లు మహబూబ్‌పై దాడి చేశారు. అడ్డుకోబోయిన వారిని సైతం కొట్టారు. గాయాలైన మహబూబ్‌ను చికిత్స కోసం మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని చెప్పారు. తన భర్త మృతికి కారణమైన నలుగురిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రేష్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

బీరువాను పగలగొట్టిన దృశ్యం

చేర్యాల, అక్టోబరు 6, ప్రభాతవార్త : తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన ముస్త్యాల గ్రామంలో చోటుచేసుకుంది. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన బాధితుడు తరిగొప్పుల నర్సింలు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 4న కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి ఆదివారం మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని, లోపలికి వెళ్లి చూడగా బీరువా తలుపులు పగలగొట్టి అందులో దాచి పెట్టిన మూడున్నర తులాల బంగారు నక్లెస్ గొలుసు, అరతులం ఉంగరం, 25 తులాల వెండి పట్ట గొలుసులు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారని గుర్తించారు. సోమవారం పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సమాచారం.

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

అల్లాదుర్గం, అక్టోబరు 6, ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ శంకర్ పేర్కొన్నారు. ఎస్ఐ శంకర్ కథనం ప్రకారం... సోమవారం టాస్క్ ఫోర్స్ సిఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంల

భారతీయ కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఆశీర్వాదం అందచేస్తున్న ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 6ప్రభాతవార్త:
విద్యతోపాటు భారతీయ కళలపై పట్ల ఆసక్తి పెంచుకోవాలని ప్రజా ఏక్తా జాతీయ పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త అన్నారు. కొడియాపాటి తనవిభరత నాట్యం అరగ్రేటం చేసే ముందు గజ పూజ చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త పాల్గొన్ని ప్రత్యేక పూజ చేశారు.ఈ సందర్భంగా చిన్నారి కోడియాపాక తనవి భరత నాట్యం నేర్చుకోవడం పట్ల ఆయన అభినందించారు.భారత దేశంలో భరత నాట్యం,కూచిపూడి కళలకు ఎంతో గౌరవం ఉందన్నారు.తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.చిన్నారి తనవి భరత నాట్యంలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.తనవి శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం.

బేగంపేట అక్టోబరు 6,ప్రభాతవార్త
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో సోమవారం చండీ హోమం నిర్వహించారు.ఈ హోమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.మనోహర్‌రెడ్డి,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి రామేశ్వర్ 100మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ ఓ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి: బిజెపి డిమాండ్

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బిజెపి నేతలు

అల్వాల్, అక్టోబరు 6 ప్రభాతవార్త:
ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో బాగంగా సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించిన అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సర్వే నెంబర్లు 573, 574, 575లోని ఖాళీ స్థలాలలో నిర్మాణాలు లేకుండా 80 ఇంటి నెంబర్లు మంజూరు చేయడాన్ని పెద్ద స్కామ్‌గా వారు అభివర్ణించారు. న్యాయపరమైన వివాదాలు ఉన్నా వాటిని పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమంగా ఇంటి నెంబర్లు మంజూరు చేసిన సిబ్బందిని తక్షణం విధులు నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్టీ కో కన్వీనర్ మల్లిఖార్జున్ గౌడ్ నేతలు మాణిక్యరెడ్డి, క్రిష్ణారెడ్డి, దండుగుల వెంకటేష్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల దశ దిశ నిర్ధేశించేది ఉపాధ్యాయులే

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వవిద్యార్థులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు6 ప్రభాతవార్త
భావి భారతపౌరులుగా బాల్యంనుండే తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత కేవలం ఉపాధ్యాయులతోనే సాధ్యమని భారతీయ జనతాపార్టీ నాయకులు ఓబిసి మెర్చా అసెంబ్లీ కో-కన్వీనర్ తాళ్లూరి రాము అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరింకుని 1995-96 సంవత్సర పూర్వ విద్యార్థుల నాయకత్వంలో ఖానాపూర్‌లో పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనంలొ భాగంగా ఉపాధ్యాయులను ఘనంగా షాలువాలు, పూలదండలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూదారావుపేటలోని జిల్లా పరిషత్‌పాఠశాలలో 1995-96లో చదువుకున్న పూర్వ విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం అభినంద నీయమన్నారు. గురుబ్రహ్మ, గురుర్‌విష్ణు గురుదేవో మహేశ్వరా అన్నసూక్తిని గురువులు విద్యార్థులకు బోధిస్తే దానినితూచా తప్పకుండా పాటించి గురువులను సత్కరించి క్రమశిక్షణ, విజ్ఞతను చాటుకున్న పూర్వ విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర స్వామి, రవిందర్, ప్రభాకర్, గంగాధర్, బెంజిమెన్‌నుపూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

పిజి, పిహెచ్‌డి కోర్సుల ప్రవేశాల గడువు పొడిగింపు

అత్తాపూర్ అక్టోబరు6,ప్రభాతవార్త :
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న పీజీ (రెగ్యులర్ మరియు ప్రత్యేక కోటా), పీ హెచ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువు ని పొడిగించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ప్రకటించారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తులని ఆన్ లైన్ లో ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 11 వ తేదీ వరకూ దరఖాస్తు రుసుము చెల్లించవచ్చని వివరించారు.అభ్యర్థుల వినతి మేరకు ఈ నెల 6 వ తేదీ వరకూ ఉన్న దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువుని 12 వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు కోర్సులకు సంబందించిన పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్ నాయక్‌నుజాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈమేరకు శ్రీపాద్‌యెస్‌నాయక్‌ను శాలువ కప్పి బొకె అందచేశారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి : సిపిఐ నాయకులు

నిజాంపేట్, అక్టోబర్ 6, ప్రభాతవార్త
అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రగతి నగర్ వైకుంఠదామని అభివృద్ధి చేయాలనీ సీపీఐ అధ్యర్యంలో బుద్ధాభవన్లోని హైద్రా ప్రజావానిలో అడిషనల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండలంలో కబ్జాదారులు వెయ్యిల కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను ఇష్టరాజ్యాంగ కబ్జాచేస్తుంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. సంతోష్ నాయక్ అనే వ్యక్తి నిజాంపేట్ సర్వే నెంబర్ 191లో 59జిఓ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా దాదాపు 200గజాలు కబ్జా చేసి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం చేస్తుండని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు పట్టించుకోలేదన్నారు. పైగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను కలెక్టర్‌కి ఇచ్చే రిపోర్టులో సంతోష్ నాయక్ బిల్డింగ్ పూర్తిగా తొలగిచ్చినట్లు ఇచ్చాడు అంటే అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. గతంలో ఎర్ర కుంటలో మాజీ కమిషనర్ ఏమైదో, గతంలో నిజాంపేట్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఏమైందో గుర్తు పెట్టుకోవలని వారు గుర్తుచేశారు. అలాగే నిజాంపేట్ ఇందిరమ్మ ఇల్లు ఫేస్ 3 బ్లాక్ 21,22 వెనక జరుగుతున్న ప్రభుత్వ స్థలం ఆక్రమించి చేస్తున్న అక్రమ నిర్మాణం దసరా పండుగ ముందు ఆగింది. పండగ సందర్భంగా ఇప్పుడు మళ్ళీ కొనసాగుతుందని గుర్తు చేశారు. అలాగే అక్రమ షెడ్లు ఎక్కడ పడితే అక్కడ ప్రగతి నగర్ జగన్ స్టూడియో దగ్గర కూడా చేస్తున్నారని పిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ బొజ్జ సరితకి చీమ కూటినట్లు కూడా ఐయితలేదు. కొద్దిగా దానిపై దృష్టి పెట్టి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. ఒక వైపు ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే సాధారణ ప్రజలు మరణించిన తరువాత వారి అంతక్రియలు చేయడానికి గత కొంత కాలంగా ఉపయోగిస్తున్న ప్రాంతాని కూడా కబ్జా చేస్తే స్థానిక నాయకులు తప్ప, ఒక అధికారి ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులు అట్టి సమస్యను పరిస్కారం చేయక పోవడం అంటే ఓటు రాజకీయలు తప్ప ప్రజాసమస్యలతో సంబంధం లేదని నిర్ధారణ అవుతుందని అన్నారు. పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమైండు చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నికంటి దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి.బాలును స్మరించుకోవడం అంటే పాటకు పట్టాభిషేకం చేసినట్లే : వంశీ రామరాజు

చిక్కడపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త: పద్మభూషణ్, గానగంధర్వులు డాక్టర్ ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం స్మరించుకోవడం అంటే పాటకు పట్టాభిషేకం చేసినట్లేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. పద్మభూషణ్, గానగంధర్వులు డాక్టర్ ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం స్మరించుకుంటూ 'బాలు పాటకు బ్రహ్మరథం' కార్యక్రమం సోమవారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామ్‌కుమార్, ప్రముఖ గాయని భార్గవి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రామ్‌కుమార్ తయారు చేయించిన ఇరవైఆరు అంగళాలతో ఎస్‌పి.బాలు విగ్రహాన్ని డాక్టర్ వంశీ రామరాజుకు బహుకరించారు. వంశీ రామరాజు మాట్లాడుతూ ఈ విగ్రహాన్ని బుధవారం కుంట్లూరులో ఉన్న ఘంటసాల గుడిలో ఆ మహనీయుడి పక్కనే ఎస్‌పి.బాలు విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు రవి శంకర్, నాగేందర్ పాడిన ఎస్‌పి.బాలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు హాజరై అద్భుతంగా గానం చేసిన గాయనీ గాయకులను సత్కరించి ప్రసంగించారు. ప్రముఖ సినీగేయరచయిత జెకె.భారవి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, పిఎంకె.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

గానగంధర్వులు ఎస్‌పి.బాలు ప్రతిమను డాక్టర్ వంశీ రామరాజుకు అందజేస్తున్న ప్రముఖ గాయకుడు శ్రీరామ్‌కుమార్

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు చెల్లించడంలో రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం : వేముల రామకృష్ణ

హైదరాబాద్ అక్టోబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల బకాయిలను చెల్లించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. సోమవారం బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ సుందరీకరణకు నిధులు మాత్రం వస్తాయని, కాని రాష్ట్రంలో 12.75లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు మాత్రం నిధులు మంజూరు చేయడం సాధ్యం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకార వేతనాలు సరైన సమయంలో అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఫలితంగా ఉన్నతం విద్యలో రాణించాలనే కల నెరవేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, మూసి సుందరకరణపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదన్నారు. ఈ సమాశంలో బీసీ విద్యార్థి సంఘం నేతలు రాజేష్, ప్రవీణ్, కుమార్, జగదీష్, దయాకర్, బాలు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త:
చిక్కడపల్లి బాపూనగర్‌లోని బాపుసేవక్ సమాజ్, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని శివశ్రీ ఆనంద్‌స్వామి, శివశ్రీ ఈశ్వర్‌స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా విశేషంగా పూజలు నిర్వహించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, బిజెపి నేత జి.దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో సకల సుఖాలు ప్రతి ఒక్కరికీ కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో లలితాసహస్రనామ పారాయణ కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ప్రతి ఒక్కరు పేదలను అదుకునేందుకు ముందుకు రావాలి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

బిఆర్‌ఎస్ నేత వివేక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు పేదలను అదుకునేందుకు ముందుకు రావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో బిఆర్‌ఎస్ సీనియర్ నేత రూపుల వివేక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాసరావు, యువనేత ముఠాజైసింహాతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు శంకర్ మూది రాజ్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, సీనియర్ నేతలు వెంకటకృష్ణ(బబ్లూ), ముచ్చకుర్తి ప్రభాకర్, అయినేని కిషన్‌రావు, కూరగాయల శ్రీను, అస్లామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న అనుభూతి మరెందులో ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ప్రజలెదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు.

రాంచందర్‌రావుతో ఆలపాటి లక్ష్మీనారాయణ భేటి

జూబ్లీహిల్స్, అక్టోబరు 6, ప్రభాతవార్తః
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావును జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ నేత ఆలపాటి లక్ష్మీనారాయణ సోమవారం కలిశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, బీసీ నేతగా తనకు అవకాశం ఇవ్వాలంటూ కోరారు. పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని, పార్టీ నిర్ణయానుసారం నడుచుకోవాలని సూచించినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీసీ ఓటర్లు అత్యధికంగా ఉన్న విషయాన్ని సైతం అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

దుర్గామాత లాకెట్ వేలంపాటలో రూ.లు లక్షా 35వేలు

జగద్గిరిగుట్ట, అక్టోబరు 6 ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్‌లోని శ్రీపోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఓజ్జోళ్ల బాల్‌రాజ్ యాదవ్, జి.సుధాకర్, మామిడాల రవిందర్‌రెడ్డి, రమేశ్, పరుష వేణులతోపాటు కమిటీ నిర్వాహకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపు సందర్భంగా నిర్వహించిన అమ్మవారి చేతిలోని ఒకగ్రాము లాకెట్‌ను రు.లు.లక్ష 35వేలకు ఆరుట్ల సుధాకర్ దక్కించుకున్నారు. యాభైగ్రాముల వెండి లాకెట్‌ను యాభై ఎనమిది వేలకు నందిమల్ల ప్రవీణ్‌కుమార్ దక్కించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ఓజ్జోళ్ల బాల్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ రంగారెడ్డినగర్ వాసులపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. కుల,మత వేధంలేకుండా దుర్గామాత ఉత్సవాలు, ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఊరేగింపు అనంతరం అమ్మవారి నిమజ్జనంకోసం ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయానికి తరలివెళ్లారు.

డిజిపి శివధర్‌రెడ్డిని కలిసిన రాజిరెడ్డి

డిజిపి శివధర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఐఎన్‌టియూసి ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త
రాష్ట్రానికి నూతనంగా నియమితులైన డిజిపి బి.శివధర్ రెడ్డిను సోమవారం ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి కలిశారు. అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా డిజిపి బి. శివధర్ రెడ్డికి దసరా,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త
నియోజవర్గంలోనే ఆదర్శ వంతమైన డివిజన్‌గా రహమత్ నగర్‌ను తీర్చిదిద్దే విధంగా తగిన విధంగా కృషి చేయటం జరుగుతుందని డివిజన్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎస్సీఆర్ హిల్స్ మహాత్మానగర్‌లో రూ.7.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు, హెచ్‌ఎఫ్‌నగర్‌లో రూ.ఒక కోటి 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్‌లో చేపట్టే అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టేలా సహకరించారని పేర్కొన్నారు.

గుండెసంబంధిత అంశాలపై అవగాహన సదస్సు

చిక్కడపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త: గుండె నాళాల్లో అవరోధాలు ఏర్పడే వారికి, సకాలంలో రోగ నిర్ధారణ , డ్రగ్‌కోటెడ్ బెలూన్లు వంటి కొత్త చికిత్సా ఎంపికలను పొందడం దీర్ఘకాలిక ఫలితాలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డాక్టర్ పంకజ్ జరివాలా అభిప్రాయపడ్డారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో గుండె సంరక్షణకు కొత్త విధానం: మెటల్ స్టెంట్లు లేకుండా మూసుకుపోయిన ధమనులకు చికిత్స అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జరివాలా మాట్లాడుతూ నేడు తెలంగాణలో ప్రధాన ఆరోగ్య సవాళ్లలో ఒకటిగా గుండె జబ్బులు నిలుస్తున్నాయని, చిన్న వయస్సులోనే ఎక్కువ మంది ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

8నుంచి ఎన్టీఆర్ స్టేడియంలో "అమృత ఉత్సవాలు "

-కామాఖ్యామృత శోధన అధ్యక్షులు కె.వి.వి సతీష్‌బాబు

హైదరాబాద్, అక్టోబరు 6,ప్రభాతవార్త:
ప్రపంచ శాంతి, సౌభ్యాగ్యం కొరకు అమృతానంద సరస్వతి ఆశిస్సులతో..వేణుశ్యామ ఆధ్వర్యంలో ఈనెల 8నుంచి 10వరకు మూడురోజులపాటు అమృత ఉత్సవాలు" నిర్వహించనున్నట్లు కామ్యాఖ్యామృత శోధన అధ్యక్షులు కె.వి.వి సతీష్‌బాబు, సెక్రటరీ ప్రసన్నకుమార్‌లు తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సతీష్ బాబు మాట్లాడుతూ మూడురోజులపాటు నిర్వహించే ఈకార్యక్రమంలో లక్షలాదిమంది భక్తులకు పాల్గొంటారని అందరికీ ఉచిత ఎంట్రీ ఉంటుందని కాకపోతే రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలన్నారు. మొదటిరోజు బుధవారం ఆనందగళ లలితామృతం కార్యక్రమంలో భాగంగా సామూహిక లలితా సమస్రనామ పారాయణం సాయంత్రం 5గంటలకు జరగుతుందని తెలిపారు. అలాగే రెండోరోజు గురువారంఅష్టోత్తర సిరిజ్యోతి పూజ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వెయ్యికిలోల పుష్పాలతో చక్ర అలంకరణ,5 గంటల నుంచి సిరిజ్యోతిపూజ, కళావానం, కడ్గమాలార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే చివరిరోజు శుక్రవారం అస్టోత్తర సిరిజ్యోతి పూజ, అనంత అమృత ఛండీహోమం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఆసక్తిగల వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సతీష్‌బాబు, ప్రసన్నకుమార్ తదితరులు

రోడ్డు పనుల నాణ్యతలో రాజీపడే ప్రసక్తేలేదు : కొలన్ హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త
రోడ్డు పనులలో నాణ్యతలో రాజీపడే ప్రసక్తేలేదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్.జి విస్టాస్‌లో బి.టి రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు హన్మంత్‌రెడ్డి దృష్టికి తీసుకవచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన హన్మంత్ రెడ్డి మున్సిల్ ఫండ్స్ ద్వారా బి.టి రోడ్డు నిర్మాణానికి కొరకు రూ.40,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో సోమవారం కొలన్ హన్మంత్ రెడి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, ఎక్స్ వార్డు మెంబెర్ కావాలి గోపాల్ ముదిరాజ్, ఎక్స్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, జైబెరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్ద నోళ్ల సంజీవ రెడ్డి కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు భాగ్యరెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న హన్మంత్‌రెడ్డి

మార్వాడి గో బ్యాక్ జెఎసికి ఏర్పాటైన నూతన కార్యవర్గం

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

సైఫాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏర్పాటైన మార్వాడి గో బ్యాక్ జెఎసికి సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ మార్వాడి గో బ్యాక్ జెఎసిని రాష్ట్రంలో మరింతగా బలోపేతం చేయడానికే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోడం జరిగిందని జెఎసి రాష్ట్ర కమిటీ ఛైర్మన్ డా.పిడమర్తి రవి చెప్పారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జెఎసి కో-ఛైర్మన్‌గా కరాటే శ్రీహరి, కో-ఆర్డినేటర్‌గా బొమ్మర స్టాలిన్, ఉపాధ్యక్షుడిగా అందె కృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సురేందర్ సన్ని, పి.రాములునేత, డా.మీసాల మల్లేష్, వైస్-ఛైర్మన్‌గా గజ్జల మల్లికార్జున్, మాడుగుల నరసింహ, గుర్రం కోటేష్, రాష్ట్ర కార్యదర్శిగా మాడుగుల శివ, నక్క రమేష్, జోగు గణేష్, శ్రీనివాస్‌గౌడ్, సూర్యారావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా చాగంటి శేఖర్, సికింద్రాబాద్‌కు కిషన్‌యాదవ్, మహబూబ్‌నగర్‌కు బుర్ర సురేష్, యువజన విభాగం అధ్యక్షుడిగా నక్క మహేష్, మ

పోలీసులు అక్రమ అరెస్టులతో

రైతు ఉద్యమాన్ని ఆపలేరు

హెచ్ఎండిఏ కార్యాలయానికి వెళ్లకుండా అడ్డగింత

తలకొండపల్లి అక్టోబర్ 6,ప్రభాత వార్త: రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల సమస్యలను చెప్పుకోవడానికి హెచ్ఎండిఏ కమిషనర్ ను కలవడానికి వెళ్తున్నారన్న నేపంతో సిపిఎం పార్టీ నాయకులను రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య ఆరోపించారు.సోమవారం ఉదయం సిపిఎం పార్టీ ఆమనగల్ మండల కార్యదర్శి పిప్పళ్ళ శివశంకర్, మాజీ ఎంపీటీసీ బందారు లక్ష్మయ్య సిపిఎం పార్టీ తలకొండపల్లి మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య ఫుల్ సింగ్ తండా రైతు నరసింహ నాయక్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించి హెచ్ఎండిఏ వారు ప్రకటన విడుదల చేసిన అనంతరం స్థానికంగా రైతులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక రూపాల్లో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టి ఎమ్మార్వో గారికి ఆర్డీవో గారికి వినతి పత్రాలు అందజేశారు అయినా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో ఈరోజు హెచ్ఎండిఏ కమిషనర్ గారిని కలిసి తమ బాధను చెప్పుకోవడానికి వెళుతున్న రైతులను తెల్లవారుజాము నుండే బాధిత గ్రామాలలో రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి సోదాలు నిర్వహించి వ్యవసాయ పొలాల వద్ద రోడ్లపై ఉన్న నాయకుల ఫోన్లను ట్యాప్ చేసి లొకేషన్ ట్రేస్ చేసి అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా ఉమ్యాలను రైతు ఉద్యమాలను అణిచివేయలేరని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా మార్చిన అలైన్మెంట్ వెనక్కి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు నిర్వహించి మార్కెట్ ధరకు అనుగుణంగా మూడంతలు రేటు చెల్లించి రైతుల ఆమోద అంగీకార పత్రాలు సేకరించిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తూ రైతులను మోసం చేసి బలవంతంగా భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో మరింత ప్రజా ఉద్యమాలు రైతు ఉద్యమాలు ఉధృతంగా చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

జెడ్పిటిసి టికెట్టు అంజయ్య గౌడ్‌కు ఇవ్వాలి

తలకొండపల్లి అక్టోబర్ 6, ప్రభాతవార్త: తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడు కు తలకొండపల్లి మండల జడ్పిటిసి టికెట్ ఇవ్వాలని కోరుతూ సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామానికి చెందిన అంజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతున్నాడని, గతంలో సింగల్ విండో చైర్మన్గా పనిచేశాడని అతనికి జెడ్పిటిసి టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని సందర్భంగా ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన వెల్జాల గ్రామస్తులు

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాసమూర్తి , భగవాన్ రెడ్డి, అంజయ్య గౌడ్ వెంకటరెడ్డి వెంక రెడ్డి కృష్ణయ్య గౌడ్ రవికిరణ్ సాయికుమార్ గౌడ్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి అక్టోబర్ 6, ప్రభాతవార్త: తలకొండపల్లి మండల పరిధిలోని ఆర్య నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని సూర్య నాయక్ తాండాకు చెందిన పాతులవాత్ వశ్య(65)అనే వ్యక్తి అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ ఉప్పల ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అంద జేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నూకం వెంకటయ్య, జానీ, కిషన్, స్వాముల రవి నాయక్ తదితరులు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

ఏ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే విజయం

కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుల్కచర్ల, అక్టోబర్ 06 ప్రభాతవార్త: ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. సోమవారం కుల్కచర్ల గ్రామపంచాయతీలోని మినీ ఫంక్షన్ హాల్ లో పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో స్థానిక నాయకులతో కలిసి రాబోయే ఎన్నికల్లో భాగంగా అ ఽసరించాల్సిన ముఖ్య విషయాల గురించి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎవరికి బీఫామ్ ఇచ్చిన వారిని గెలిపించాలని వారు కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల రూపంలో ఐదు లక్షల రూపాయలు అందజేస్తున్న ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ దేనాన్ని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని అందుకోసం తమ తమ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన నాయకుల ఽ గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

కొడంగల్,అక్టోబర్ 6ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్ర నూతన డీజీపీ శివధర్‌రెడ్డిని తెలంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు .రాష్ట్ర డీజీపీగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన శివధర్‌రెడ్డిని సోమవారం హైద్రాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిసినట్లు గురునాథ్‌రెడ్డి తెలిపారు.

డీజీపీని కలిసిన పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 6, ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టం-2005పై వారోత్సవాల్లో భాగంగ జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల వారీగ అవగాహన సదస్సులు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. సోమవారం ఆయన పేర్కొంటూ సమాచార వారోత్సవాల్లో భాగంగ సమాచార చట్టం-2005పై వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీ నుంచి 12వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రచారం చేయాలని అన్నారు. జిల్లా, డివిజన్,మండల స్థాయిలలోని అన్ని కార్యాలయాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో ఈ అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి వివరించాలన్నారు. ఈ చట్టాన్ని ఏ విధంగ ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ మనుచౌదరి సంబంధిత అధికారులకు సూచించారు.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

నోడల్, పోలింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

రంగారెడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06 ప్రభాతవార్త : రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలను నోడల్ అధికారులు, పోలింగ్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పోలీస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎన్నికల నోడల్ అధికారులు, అడిషనల్ కలెక్టర్లతో కలిసి జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి ఎన్నికల అధికారులు ఒక టీం గా ఏర్పడి సమన్వయంగా పనిచేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సభలు, ర్యాలీలు సమావేశాల కొరకు అనుమతి పొందాల్సి ఉంటుందని సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించనట్లైతే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ సర్వేలెన్స్ టీం, స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీంలు, ఆయా టీంలలో పోలీసు శాఖ సిబ్బంది తప్పని సరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని డిసిపి సునీతారెడ్డి తెలిపారు. అడిషనల్ డిసిపిలు సమస్యాత్మక గ్రామాలను త్వరలో గుర్తించి తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సైబరాబాద్ పోలీస్ శాఖ అడిషనల్ డీసీపీలు, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, అభ్కరి శాఖ సుపరిడెంట్లు కృష్ణప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అదికారులు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి

సన్న బువ్వ తినండ్రి.. చక్కగా చదువుండ్రి

-మధ్యాహ్న భోజనం పరిశీలించిన మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ

నందిగామ అక్టోబర్ 6 ప్రభాతవార్త: నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం మెను ఏర్పాట్లను పరిశీలించారు. సన్న బువ్వతిని క్రమశిక్షణతో చక్కగా చదవాలని విద్యార్థులకు సూచించారు. హైస్కూల్ నూతన భవన నిర్మాణం పనులు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మరుగుదొడ్లు,మూత్రశాలల కోసం ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు బి జంగయ్య గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, బి కృష్ణ యాదవ్, చించేటి శివ, శివగళ్ల సతీష్, గంగి శెట్టి శ్రీశైలం, గంగిశెట్టి ప్రమోద్, తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమీకృత గురుకులాల తరలింపుపై స్పష్టత ఇవ్వాలి

తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు

కొడంగల్,అక్టోబర్ 6ప్రభాతవార్త: కొడంగల్‌కు కేటాయించిన మెడికల్,వెటర్నరీ కళాశాలల,సమీకృత గురుకుల పాఠశాలలను లగచర్లకు తరలిస్తున్నారని వస్తున్న పుకార్లపై ప్రభుత్వం, అధికారులు స్పష్టత ఇవ్వాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్‌పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన అప్పాయిపల్లి 19 సర్వే నెంబర్ రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.కొడంగల్ మండలం అప్పాయి పల్లి,పాతకొడంగల్ గ్రామాల్లో పేద దళిత,బహుజనుల భూమిని మెడికల్,వెటర్నరీ కళాశాలలు,సమీకృత గురుకుల పాఠశాలల అభివృద్ధి పేరుతో సాగులో ఉన్న భూమి తీసుకొని అంగు, ఆర్భాటాలతో రాజకీయ నాయకులు,జిల్లా అధికారుల చేతుల మీదుగా భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు.అనంతరం వీటిని వేరే ప్రాంతాలకు(లగచర్ల,హకీంపేట) గ్రామాలకు తరలిస్తున్నారనే చర్చ జోరుగా కొనసాగుతున్నదని,అంతేగాక వివిధ పత్రికల్లో వస్తున్న వార్తలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.అప్పాయిపల్లిలో మెడికల్, వెటర్నరీ కళాశాలకు తీసుకున్న భూమికి సంభందించి తమకు ఇస్తామన్న నష్టపరిహారం,ఉద్యోగాలు ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వకుండానే వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని వస్తున్న వార్తలు ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందని,దీనిపై ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన వైఖరిని వెల్లడించాలన్నారు.అదే జరిగితే మా భూమిని మాకే ఇవ్వాలని లేదంటే పెద్ద ఎత్తున మరో ఉద్యమాన్ని చేయడానికి వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో పెట్టాల్సిన కోస్గీ బస్‌డిపో, పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే కేటాయించారని,మళ్ళీ మెడికల్,వెంటర్నరీ,సమీకృత గురుకుల పాఠశాలలు వేరే వేరే కారణాలతో లగచర్ల,హకీంపేట్‌కు తరలిస్తామంటే ఊరుకునేది లేదని,కొడంగల్‌లో ఐక్య కార్యచరణ కమిటీ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి 19 సర్వేనెంబర్ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

మెడికల్ కళాశాల,ఇంటిగ్రెటెడ్ పాఠశాలను తరలించవద్దు : సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్ మెడికల్ కళాశాల,ఇంటిగ్రెటెడ్ పాఠశాలలను లగచర్ల,హకీంపేటకు తరలించడం సరైదికాదని ప్రభుత్వం వెంటనే తరలించడాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి రైతుల నుంచి మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూ సేకరణ చేయడంతో పాటు దినికి అనుగుణంగా 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు.అలాగే పాతకొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను ఏర్పాటు చేస్తామని శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్నా నత్తనడకన పనులు ప్రారంభించి ప్రస్తుతం ఎందుకు తరలిస్తున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొడంగల్ నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎంతో ఆశలతో ఎదురుచూస్తున్నారని తీసుకొచ్చిన మెడికల్ కళాశాల,ఇంటిగ్రెటెడ్ వసతి గృహాలను తరలించి ఈ ప్రాంతానికి అన్యాయం చేయవద్దని కోరారు.

అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులుగా తుంకి రమేశ్



అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తుంకి రమేశ్‌కు నియామక పత్రాన్ని అందజేసిన డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి.పాల్గొన్న నాయకుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 6, ప్రభాతవార్త: అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తుంకి రమేశ్ (మజీద్‌పూర్) నియమితులయ్యారు. సోమవారం అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలకు కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం ఉత్తర్వులు వెలువడ్డాయి. అలియాబాద్ మున్సిపాల్టీకి కాంగ్రెస్ అధ్యక్షులుగా (శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) తుంకి రమేశ్ నియమితులు కాగా, మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశ (ఉద్దెమర్రి మాజీ సర్పంచు) నియమితులయ్యారు. మేడ్చల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టీలు అలియాబాద్ మున్సిపాల్టీకి కాంగ్రెస్ అధ్యక్షులుగా తుంకి రమేశ్ నియ మితులైనట్లు ఉత్తర్వులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి తుంకి రమేశ్‌కు అభినందనలు తెలిపి అందజేశారు. దీనికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌ల సహకారంతో ఆయన నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జిపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎన్.విష్ణుగౌడ్, ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, సీనియర్ నాయకులు ముద్దం సంజీవరెడ్డి, ఎల మల్లేశ్, బండి రాంరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోదూరి నర్మదా, నాయకులు భూమిరెడ్డి, నవీన్‌రెడ్డి, బండి శ్రీకర్‌రెడ్డి, ఎం.నవీన్, ఎన్.వెంకటయ్య, వి.మహేశ్, తుంకి స్వామి, కె.వెంకటేశ, వి.బన్నీ,తదితరులు పాల్గొన్నారు. అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన తుంకి రమేశ్‌ను పలువురు నాయకులు అభినందించి సన్మానించారు. తనను అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డికి, పైన పేర్కొన్న నాయకులందరికి తుంకి రమేశ్ దన్యవాదాలు తెలియజేశారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన

మంచాల సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మంచాల మండలం దాద్‌పల్లి గ్రామంలో శ్రీ ఈశ్వర రామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా మంచాల మండలం దాద్‌పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం నుండి సోమవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,రాజు నాయక్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అయిన బీఆర్ఎస్ నేతలు

బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

షాద్‌నగర్ రూరల్, అక్టోంబరు 6, (ప్రభాత వార్త) : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టిపీడిస్తుందని, రైతుల పక్షాన నిలబడవలసిన ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని బీఆర్ఎస్ నేతలు, గ్రామాల రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆందోళన నేపథ్యంలో సోమవారం ఉదయం అయ్యవారిపల్లి, భీమారం గ్రామాలకు చెందిన నేతలు వీరేశం, శివలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి భూమిని నమ్ముకొని జీవనంసాగిస్తున్న పేద రైతుల పొట్టను కొట్టేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని, కనీసం నిరసన తెలిపే స్వేచ్ఛను కూడా ఇవ్వకుండా అరెస్టులతో బెదిరింపులకు దిగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ ఏ ఆందోళన చేసిన ముందస్తుగానే అరెస్టులను చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అలుగులో పర్యాటకుల సందడి..

అలుగు నీటి ప్రవాహం వద్ద సరదాగా గడుపుతున్న పర్యాటకులు

దుద్యాల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్నాబాద్ చెరువు కలుగు పారుతుండడంతో పర్యాటకులతో సందడి నెలకొంది. గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం అలుగులో ఆనందంగా గడుపుతున్నారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి సోమవారం అలుగు ఉధృతి మరింత పెరిగింది. దీంతో పర్యాటకుల తాకిడి పెరిగి అలుగులో సందడి వాతావరణం ఏర్పడింది.

ఆసరా పింఛన్ల సరఫరాలో ఇబ్బందులు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు బోడి వెంకట్‌రెడ్డి

దౌల్తాబాద్,అక్టోబర్ 06,ప్రభాతవార్త: ఆసరా పింఛన్ల సరాఫరాలో వృద్ధులు,వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు బోడి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సోమవారంరోజు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పింఛన్లతో వృద్ధులు,వికలాంగులు,వితంతువులు ఎంతో ధీమాగా ఒకరిపై ఆధారపడకుండా ఆర్థికంగా ఎవ్వరి దగ్గర చేయి చాపకుండా జీవనం కొనసాగిస్తున్నారన్నారు.పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతి వలన వృద్ధులు,వికలాంగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వారు పింఛన్లను తీసుకునే సందర్భంలో వేలి ముద్రలు సరిగ్గా రాక పోవడం,కళ్ళ స్కానింగ్ ద్వారా సైతం పింఛన్ తీసుకునేందుకు సర్వర్ ఇబ్బందులు కలగడంతో వారు పింఛన్ డబ్బులు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున ప్రభుత్వం ఇట్టి విషయం పట్ల పునరాలోచించి వేలి ముద్రలు,కళ్ళ ద్వారా పింఛన్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న వృద్ధులు,వికలాంగులకు గతంలో మాదిరిగా పంచాయితీ కార్యదర్శుల లాగిన్‌తో పింఛన్‌లు ఇప్పించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఏడుపాయలలో పల్లకీ సేవ...

పావన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవానీమాత సన్నిధిలో సోమవారం పౌర్ణమిని పురస్కరించుకొని పల్లకీసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవవిగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించి పల్లకీలో ఊరేగించారు. రాజగోపురం నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపు శివాలయం మీదుగా కొనసాగి మళ్లీ రాజగోపురం చేరుకుంది. ఈ ఊరేగింపులో ఆలయసిబ్బంది సూర్యశ్రీనివాస్, ప్రతాపరెడ్డి, బ్రహ్మచారి, నరసింహులు, నరేష్, బత్తిని రాజు, వరుణాచారితోపాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మండల వ్యవసాయాధికారిగా శ్రీనివాస్‌రాజు

పావన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:

పావన్నపేట మండల వ్యవసాయాధికారిగా వి.శ్రీనివాస్ రాజు నియామకమయ్యారు. ఇంతవరకు ఇక్కడ డిప్యుటేషన్‌పై పనిచేసిన నాగమాధురి డిఎఓ కార్యాలయానికి వెళ్ళారు. కాగా ఇంతవరకు ఖమ్మం జిల్లాలో పని చేసిన శ్రీనివాస్‌రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి సమస్యలున్నా తమ కార్యాలయంలో సంప్రతించాలని సూచించారు.

సిజెఐ పైన దాడి సిగ్గుమాలిన చర్య

-దళిత ప్రజా సంఘాల నాయకులు

మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

గజ్వేల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

సిజెఐ పైన దాడి సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిస్తున్నామని, దాడిచేసిన వ్యక్తిని వెంటనే బార్ కౌన్సిల్ డిస్మిస్ చేయడంతోపాటు అతన్ని అరెస్ట్ చేయాలని దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. సోమవారం గజ్వేల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న సుప్రీంకోర్టు సిజెఐ గవాయి కోర్టు కేసులో వాదనలు జరుగుతుండగా ఒక లాయరు సుప్రీంకోర్టు సిజెఐ పైకి తన షూ విసరడమనేది యావత్‌భారతదేశంపై దాడిగానే పరిగణించబడుతుందని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కేంద్రప్రభుత్వం చర్యలుతీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల కుమార్, ప్రజాసంఘాల ఐకాస రాష్ట్రకార్యదర్శి చిప్పల యాదగిరి, అంబేద్కర్‌సంఘం సీనియర్ నాయకులు పోచయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు అనుమతిచ్చి రైతులను అరెస్ట్ చేస్తారా

-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

పోలీసుల అదుపులో ఉన్న రైతులు

గజ్వేల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో హెచ్‌ఎండిఏ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునివ్వగా, ప్రభుత్వం ధర్నాకు అనుమతిచ్చి రైతులను ముందస్తుగా అరెస్ట్‌చేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వర్గల్‌మండలం సామలపల్లిలో భూములు కోల్పోతున్న రైతులను ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్‌చేశారని, రైతులను ధర్నాకు వెళ్ళకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని పెద్దలకోసమే నెహ్రూ ఔటర్‌రింగ్‌రోడ్డు నుండి 50 కిలోమీటర్లు ఉండాల్సిన రీజినల్ రింగ్‌రోడ్డు 25 కిలోమీటర్లకు కుదించారని విమర్శించారు. పెద్దల కోసం పేదరైతులను రోడ్డున వేస్తున్నారని అన్నారు. రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేదా బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నాలుగురెట్లు ధర నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం రైతులను బెదిరించి భూములు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజలనుండి తిరుగుబాటుతప్పదని, రైతులకు న్యాయం జరిగేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో జడ్పీ సీట్లు క్లీన్ స్వీప్

-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపిదే గెలుపు

-బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

రామచంద్రాపురం, అక్టోబరు 6, ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని జిల్లా పరిషత్ సీట్లను క్లీన్‌స్వీప్ చేయడంతోపాటు అత్యధికంగా గ్రామపంచాయతీలను బిజెపి కైవసంచేసుకోనుందని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ డాక్టర్ అంజిరెడ్డి పేర్కొన్నారు. స్థానికసంస్థల ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం రామచంద్రాపురం పట్టణంలో ఉమ్మడి మెదక్‌జిల్లా బిజెపి ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎంపిక, పార్టీకార్యచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నాయకులకు అంజిరెడ్డి పలుసూచనలు చేశారు. బూత్‌స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని నాయకులు, కార్యకర్తలకు బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ డాక్టర్ అంజిరెడ్డి సూచించారు.

రసాయనశాస్త్రంలో వెంకన్న గుజ్జకు పిహెచ్‌డి

పటాన్‌చెరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వెంకన్న గుజ్జ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఈపరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శివకుమార్ సోమవారం ఈవిషయాన్ని వెల్లడించారు. డాక్టర్ వెంకన్నను అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు, డివివిఎస్‌ఆర్‌వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, డాక్టర గౌసియాబేగం, పలువిభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

విశ్వవ్యాప్తంగా వాసవి క్లబ్ సేవలు

-అంతర్జాతీయ ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రకాష్

నారాయణఖేడ్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

వాసవిక్లబ్ ద్వారా విశ్వవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వాసవిక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రకాష్, గవర్నర్ ఇరుకుల ప్రదీప్‌కుమార్‌లు అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లో వాసవిక్లబ్ నూతన కార్యవర్గచే ప్రమాణస్వీకారం చేయించిన సందర్భంగా మాట్లాడుతూ 1961లో స్వాతంత్ర్య సమర యోధులు కల్వకుంట్ల చంద్రసేనగుప్త, ఒక క్లబ్‌లో సేవాకార్యక్రమాలు ప్రారంభించారని, ప్రస్తుతం అంతర్జాతీయస్థాయిలో 16 రాష్ట్రాలు, 8 దేశాల్లో ప్రతి సంవత్సరం రూ.20కోట్ల సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా వాసవిక్లబ్‌ద్వారా ఫిలోషిప్, లీడర్‌షిప్ లక్షణాలను పెంచడం జరుగుతుందని, సభ్యుల సంక్షేమానికికూడా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ నాయకులు బానురి ప్రకాష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునిగాల మాణిక్‌ప్రభు, క్యాబినెట్ సెక్రెటరీ వనం నరేందర్, రీజియన్ చైర్మన్ అల్లంకి వినయ్‌భాస్కర్, జోన్ చైర్మన్ బాల్రాజ్, పట్టణ అధ్యక్షులు దారం క్రిష్ణమూర్తి, అవోప జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, ఖేడ్ అధ్యక్షులు సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ కోటగిరి మల్లేశం, మాజీ డిప్యూటీ గవర్నర్లు భూషణం, నగేష్, మాజీ జోన్ చైర్మన్ సాయి సంగమేశ్వర్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోటగిరి సాయిబాబా, ప్రధానకార్యదర్శి అర్థం రమేష్, కోశాధికారి దారం మహేష్‌లచే గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి వాఖ్యాతగా లావణ్య వ్యవహరించారు.



నూతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం చేయిస్తున్న వాసవిక్లబ్ అధికారులు

భారీ వర్షం-ఇళ్లలోకి చేరిన నీరు

-అవస్థలు పడుతున్న ప్రజలు

దామరగిద్దలో ఇళ్లలోకి చేరిన వరదనీరు

నాగల్‌గిద్ద, అక్టోబరు 6, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నాగల్‌గిద్దతోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం తెల్లవారుఝాము నుంచి ఉదయం 10గంటల వరకు భారీవర్షం కురిసింది. రైతులు సాగుచేసుకుంటున్న పంటలు నీట మునగడంతోపాటు రహదారులు నీటిమయమయ్యాయి. మండలపరిధిలోని దామరగిద్దలో రోడ్ల పై నుంచి వరదనీరు ప్రవహించుకుంటూ గ్రామంలోని నివాసగృహాలకు చేరుకోవడంతో కుటుంబసభ్యులు పడరానిపాట్లుపడాల్సి వచ్చింది.

మాజీ మంత్రిని కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్

హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన దుర్గాప్పగారి అశోక్‌గౌడ్

నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును హైదరాబాద్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ని, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్యరావు సైతం అశోక్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు కృషి వల్ల నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్ల నిధులు వచ్చినందున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చంద్ర గౌడ్, హరికృష్ణ, రమణ గౌడ్, మల్లేష్ గౌడ్, సైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ పాటించాలి

-శాఖమూరి యాదగిరి

నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ పాటించాలని హోలియో దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 59 ఎస్సీ కులాల వారికున్న 15 శాతం నుంచి 18శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణలను అమలు చేయాలని ఎ బి సి గ్రూపుల వారిగా సీట్లు కటాయించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో ఎస్సీ 59 ఉపకులాలకు రాజ్యాంగబద్ధంగా జనాభా లెక్కల ఆధారంగా ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరించిందని గుర్తుచేశారు. అత్యంత వెనుకంజలో ఉన్న షెడ్యూల్ కులాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఇంటి నిర్మాణానికి చెట్ల నరికివేత..

చెట్లు నరికివేసిన దృశ్యం

చిలిపిచెడ్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ టీచర్ ఇంటినిర్మాణానికి ప్రకృతివనంలో పెరుగుతున్న వృక్షాలను నరికివేసిన ఘటన చిలిపిచెడ్‌మండలంలోని బద్రియతండాలో వెలుగుచూసింది. గ్రామస్థులు తెలిపినవివరాల ప్రకారం.. మండలంలోని బద్రియతండాకు చెందిన పల్లె ప్రకృతివనంలో పెరుగుతున్న వృక్షాలను అక్కడే కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం టీచర్ తాను నివాసగృహాన్ని నిర్మించుకునేందుకు నరికివేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ టీచర్‌ను వివరణ కోరగా.. తాను ఇంటి నుంచి రావడానికి దూరంగా ఉందని ఇక్కడే ఇంటిని నిర్మించుకోవడానికి చెట్లను నరికి వేశామని చెప్పారు. కార్యదర్శి మాట్లాడుతూ.. వివరాలు తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటామన్నారు.

బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని రోడ్డుపై నిరసన

జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

చేర్యాల, అక్టోబరు 6, ప్రభాతవార్త:

రిక్వెస్ట్‌బస్‌స్టాప్ ఏర్పాటుచేయాలని పట్టణశివారులోని మొండిచింత, పడమటి గుంటూరుపల్లి కాలనీవాసులు జాతీయరహదారిపై నిరసన వ్యక్తంచేశారు. సోమవారం జనగామ, సిద్దిపేట జాతీయ రహదారిపై ఆయాగ్రామాల కాలనీవాసులు నిరసన వ్యక్తంచేయగా సిపియంపార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ, సిద్దిపేట జిల్లాలకు వెళ్ళేందుకు బస్‌స్టాప్ వరకు వెళ్ళాలంటే సుమారు కిలోమీటర్ దూరం నడవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈకాలనీల్లో సుమారు యాభైకిపైగా నివాసాలు ఉన్నాయని విద్యార్థులు, కాలనీవాసులు ఎప్పుడైనా ప్రయాణానికి రోడ్డెక్కితే ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారు.

జడ్పిటిసి రేసులో శోభవెంకటనర్సింహారెడ్డి

శోభ వెంకటనర్సింహారెడ్డి ఫోటో

రాయపోల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల జడ్పిటిసి స్థానం రాజకీయ చర్చలకు కేంద్రంగా మారింది. ఈసారి ఈస్థానాన్ని జనరల్ మహిళగా రిజర్వేషన్ రావడంతో స్థానికంగా పోటీ వాతావారణం నెలకొంది. ఈనేపథ్యంలో రాయపోల్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల మాజీ సర్పంచ్ పల్పునూరి వెంకటనర్సింహారెడ్డి సతీమణి పల్పునూరి శోభ బిఆర్ఎస్‌పార్టీనుండి బరిలోనిలుస్తున్నట్లు వారు తెలిపారు.

ఇబ్బందులు కల్గకుండా వైన్ షాపును కేటాయించాలి

-ఉన్నతాధికారులకు నైబర్‌హుడ్ అసోసియేషన్ వినతి

రామచంద్రాపురం, అక్టోబరు 6, ప్రభాతవార్త:

నివాసప్రాంతాలు, విద్యాసంస్థల దగ్గర వైన్‌షాపులను నిరోధించాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ నైబర్‌హుడ్ అసోసియేసన్ బాధ్యులు అధికారులను కోరారు. 2026 జనవరి 1వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న కొత్త వైన్ షాపులను అధికారులు కేటాయించనున్నందున తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్(తేన) నివాసితుల ఆందోళనలను, అవసరమైన రక్షణలను కోరుతూ రాష్ట్ర ఎక్సైజ్‌మంత్రి, ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సంగారెడ్డిజిల్లా కలెక్టర్‌లకు సోమవారం ఇమెయిల్, స్పీడ్‌పోస్టుల ద్వారా పంపారు. తెల్లాపూర్, ఉస్మాన్‌సాగర్ ప్రాంతాల్లో ఉన్న అవుట్‌లెట్‌ల వల్ల ట్రాఫిక్‌రద్దీ, ప్రమాదాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను పేర్కొంటూ పాఠశాలలు, నివాస ప్రాంతాలకు 500మీటర్ల లోపల వైన్‌షాపులకు అనుమతించవద్దని తేన బాధ్యులు అధికారులకు వినతిచేశారు. వైన్‌షాపులకు అనుమితి ఇచ్చేముందు సమీపనివాసితుల నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్‌లను పొందడం తప్పనిసరిగా చేయాలని అసోసియేషన్ బాధ్యులు ప్రభుత్వానికి సూచించారు. సమాజ భద్రతను కాపాడటానికి, శాంతిభద్రతలను కాపాడేందుకు నివాసితులు, మహిళలు, చిన్నారులకు శాంతియుత వాతావరణాన్ని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తేన బాధ్యులు గుర్తుచేశారు.

సిపిఐ అగ్రనేతలను కలిసిన జిల్లా సిపిఐ కార్యదర్శి టిఎం కాలేఖ్

టిఎం కాలేఖ్‌ను అభినందిస్తున్న సిపిఐ జాతీయనాయకులు

నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర సిపిఐ మహాసభలకు విచ్చేసిన సిపిఐ అగ్రనేతలను మెదక్ జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి టిఎం కాలేఖ్ కలిశారు. హైదరాబాదులోజరిగిన రాష్ట్ర నాల్గవ సిపిఐమహాసభల సందర్భంగా సిపిఐపార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ డి.రాజా, జాతీయ సిపిఐ పార్టీ అసిస్టెంట్ సెక్రటరీ డాక్టర్ నారాయణ, రాష్ట్ర సిపిఐ పార్టీ సెక్రటరీ కొత్తగూడెం ఎమ్మెల్యే కె.సాంబశివరావులను మెదక్ జిల్లా సిపిఐ పార్టీ సెక్రటరీ టిఎం కాలేఖ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమహాసభ ల సందర్భంగా సిపిఐ జిల్లా సెక్రటరీలుగా మూడు పర్యాయాలు మెదక్ జిల్లా సెక్రెటరీగా పనిచేసిన టిఎం కాలేఖ్‌ను అభినందించి బొకేను అందించారు. ఈమేరకు మెదక్ జిల్లాలో సిపిఐ పార్టీని పటిష్టపరిచి బలోపేతంచేయాలని కాలేఖ్‌కు వారు సూచించారు.

తుల్జాపూర్ పాదయాత్రీకులకు అన్నదానం

-ఆరేళ్లుగా హద్నూర్ గ్రామస్థుల అన్నదానం

న్యాల్‌కల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన వరసిద్ధివినాయక కమిటీ బాధ్యులు గ్రామస్థుల సహకారంతో మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లోని శ్రీ తుల్జాభవానీమాత దర్శనానికి ఆయారాష్ట్రాల నుంచి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన భక్తులు అన్నదానం చేస్తూ వస్తున్నారు. ఈనెల 5,6,7వ తారీఖులలో పాదయాత్రికులకు అన్నదానం చేస్తున్నట్లు గ్రామభక్తులు పేర్కొన్నారు. గత ఆరేళ్లగా హద్నూర్ గ్రామస్థుల సహకారంతో తుల్జాపూర్ పాదయాత్రీకులకు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్రికులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న, రాత్రికి భోజనవసతి కల్పిస్తున్నామన్నారు. పాదయాత్రీకులకు అన్నదానంచేయడం ఆనందంగా, సంతృప్తికరంగా ఉందని ఆలయకమిటీ బాధ్యులు పేర్కొన్నారు.

నర్సాపూర్ బివిఆర్ఐటిలో ఇండియన్ బ్యాంకు శాఖ ప్రారంభం

ఇండియన్‌బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న ప్రనీష్‌కుమార్

నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్‌కుమార్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కెవి విష్ణురాజు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి కళాశాలలో కొత్త ఇండియన్‌బ్యాంకుశాఖను ఏర్పాటుచేసిన అనంతరం ఇండియన్ బ్యాంక్ నూతనకార్యాలయాన్ని ఫీల్డ్ జనరల్‌మేనేజర్ ప్రనీష్‌కుమార్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కెవి విష్ణురాజుల చేతులమీదుగా ప్రారంభించారు. అంతేగాక ఈబ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ పిఎస్ఎస్ సుధాకర్‌రావు, బ్యాంకు మేనేజర్ వై.వినయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్.సురేష్, ఎవో పర్యవేక్షణలో ఈకార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీవిష్ణు విద్యాసంస్థల వైస్‌చైర్మన్ రవి చంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా.సంజయ్‌దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, రాజశేఖర్ ఫైనాన్స్ జనరల్‌మేనేజర్, కృష్ణమోహన్, కాంతారావు, కళాశాలమేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్.సురేష్, ఎవోలు, కళాశాల వివిధవిభాగాధిపతులు, డీన్స్, ఫాకల్టీ పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం

కానుకుంటలో భగవద్గీత ప్రచారంచేస్తున్న దృశ్యం

గుమ్మడిదల, అక్టోబరు 6, ప్రభాతవార్త:

త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక హైదరాబాద్ కమిటీసభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానందయోగీశ్వరులు రచించినటువంటి త్రైతసిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో సోమవారం త్రైతసిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ, ప్రచార కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగినది. దశ అంటే పది అని, హరా అంటే నశింపజేయడం అని అర్థం ఐదుకర్మేంద్రియాలను, ఐదుజ్ఞానేంద్రియాలను యోగమార్గంలో నశింపజేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దసరాపండుగ అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక హైదరబాద్‌కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సిహెచ్ గిరి, నర్సింహచారి, కుమార్, జషిత్‌కుమార్ మధు, లక్ష్మి, నాగమణి, శారదా, సామ్రాట్, ధన్వంతరి గోపాల్, జ్యోత్స్న, నాయకులు నక్క వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతాం

-రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు శ్రీనివాస్, రత్నాకర్

సిద్ధిపేట అర్బన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ద్వారా పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థికసహకారం అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు అయిత రత్నాకర్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిరుపేదవిద్యార్థి పార్వతి చైతన్య ఉన్నతచదువుకు ఇబ్బంది పడుతుండడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకుల సమక్షంలో రూ.27500 ఆర్థికసహకారం అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సముద్రాల హరినాథ్, మాంకాల నవీన్‌కుమార్, పబ్బ మాధవి, అశోక్, మాంకాల నాగేష్, రావికంటి చంద్రశేఖర్, ఎన్‌సి రాజమౌళి, జగ్గయ్య, శేఖర్, నవీన్‌కుమార్, యాసాల వెంకట్‌లింగం, మాంకాల శ్రీనివాస్, మంచాల చిరంజీవులు, జిల్లా జగన్నాథం, మల్యాల రవీందర్, శ్రీనివాస్, కాసనగొట్టు సంతోష్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వెంకటయ్య, గంప కృష్ణమూర్తి, అర్వపల్లి హరికిరణ్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచితనీటి సరఫరా

-జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుధీర్‌గౌడ్

నర్సాపూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

నర్సాపూర్ పట్టణంలోని 2వవార్డులో ప్రజల నీటిసమస్యను పరిష్కరించడానికి ఉచిత నీటిసరఫరా సేవ ప్రారంభించినట్లు జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంతారం సుధీర్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా నర్సాపూర్ 2వవార్డులో ట్యాంక్‌లద్వారా ప్రజలకు ఉచిత నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని 2వవార్డులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతి ఇంటికి నీరు సరఫరాచేసేలా ప్రత్యేకంగా ట్యాంకర్ ద్వారా సేవలు అందిస్తానని అన్నారు. ఈవార్డులో ఎవరికైనా నీటి అవసరం ఉన్నచో 2వవార్డ్ ఇంచార్జ్ మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంతారం సుధీర్‌గౌడ్‌కు ఫోన్‌నెంబర్‌లకు 7013347057. 9985969811 ఫోన్ చేయాలని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం మందుబాబుల అడ్డా

అంగన్‌వాడీ కేంద్రంలో పగులగొట్టిన మద్యం సీసాలు

చిన్నశంకరంపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:

మండల పరిధి ఖాజాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం మందుబాబులకు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. అంగన్‌వాడీ కేంద్రంలో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, మద్యం సీసాలు పగులగొడుతున్నారు. పాఠశాలకు చిన్నపిల్లలు వస్తారని తెలిసినా కూడా ఇలా మద్యం సీసాలు పగులగొట్టడం పట్ల పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.